# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

మంగళవారం / 13.02.2024


## వాలెంటైన్స్ డే ను అడ్డుకుంటాం

@ స్వదేశీ విలువల పరిరక్షణకు కృషి
@ విదేశీ సంస్కృతిని బహిష్కరిద్దాం
@ వాలంటైన్స్ డే గ్రీటింగ్స్ ను దహనం చేస్తాం
@ నకిలీ ప్రేమను వ్యతిరేకించి తీరుతాం
@ బజరంగ్ దళ్ హెచ్చరిక
@ "పుల్వామా" అమర జవాన్లకు నివాళి అర్పిస్తామని వెల్లడి



## శాసన సభ తీరును ఖండించిన హరీష్ రావు

* శాసన సభ జరిగిన జరుగుతున్న తీరు ఖండిస్తున్నా..
* మీరు మాట్లాడి, మాకు మైకులు మాకు ఇవ్వక పోవడం సభా సంప్రదాయాలకు విరుద్ధం.
* ప్రజాస్వామ్య విలువలు మంట గలిపే విధంగా ఉంది ప్రభుత్వం తీరు.
* కాళేశ్వరం సమగ్ర స్వరూపం చాలా మందికి తెలియదు. కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌజులు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టిఎంసీల ఉపయోగం... వీటన్నింటి సమాహారం కాళేశ్వరం.
* ఒక బ్యారేజీలో ఒకటి రెండు కుంగి పోతే కోడి గుడ్డు మీద ఈకలు పీకుతున్నారు.
* మీరు వెళ్ళే దారిలో రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కుడెల్లి వాగు, పచ్చటి పొలాలు చూడండి.



**తెలంగాణవీణ,హైదరాబాద్ :** శాసన సభ జరిగిన జరుగుతున్న తీరు ఖండిస్తున్నాను అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మీరు మాట్లాడి, మాకు మైకులు ఇవ్వక పోవడం సభా సంప్రదాయాలకు విరుద్ధం అన్నారు. ప్రజాస్వామ్య విలువలు మంట గలిపే విధంగా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం తీరు.. కాళేశ్వరం సమగ్ర స్వరూపం చాలా మందికి తెలియదు.. కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌజులు, 203 కిలో మీటర్ల సొరంగాలు, 1531 కిలో మీటర్ల గ్రావిటి కెనాల్, 98 కిలో మీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల ఉపయోగి కలిసిన సమూహామే కాళేశ్వరం అని ఆయన పేర్కొన్నారు. ఒక బ్యారేజీలో ఒకటి రెండు కుంగి పోతే కోడి గుడ్డు మీద ఈకలు పీకుతున్నారు అంటూ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.మీరు వెళ్ళే దారిలో రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కుడెల్లి వాగు, పచ్చటి పొలాలు చూడండి అంటూ హరీశ్ రావు సూచించారు. కాళేశ్వరం ఫలితాలు రైతును అడగండి.. కర్ణాటక నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వచ్చి రంగనాయక సాగర్ చూశారు.. అద్భుతం అని మెచ్చుకున్నారు.. చాప్రాల్ వైల్డ్ లైఫ్ ప్రాంతంలో ప్రాణహిత కట్టాలని చూస్తే అనేక అడ్డంకులు వస్తాయని ఆయన అన్నారు. కేంద్రం, మహారాష్ట్ర, ఏపీలో నాడు కాంగ్రెస్ అధికారంలో ఉంది ఎందుకు ప్రాణహిత చేవెళ్ల కట్టలేదు అని ప్రశ్నించారు. మేము నీళ్ళు లేని నుంచి నీళ్ళు ఉన్న దగ్గరకు మార్చి ప్రాజెక్టు కట్టి నీళ్ళు అందించామన్నారు. మూడు కోట్ల మెట్రిక్ టన్నుల పంట పండింది అంటే ఆ జలాల వల్లే.. తప్పు జరిగితే చర్య తీసుకోండి.. తిరిగి పునరుద్ధరణ పనులు చేయండి అని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు.రాష్ట్రంలో దురుద్దేశంతో ప్రాజెక్ట్ పునరుద్ధరణ చేయడం లేదు అని హరీశ్ రావు అన్నారు. అద్భుతంగా నిర్మించి నీల్లు ఇస్తున్నాం.. రైతులను ఇబ్బంది పెట్టకండి.. నష్ట పోతారు.. మిమ్మల్ని ప్రజలు క్షమించరు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో పంజాగుట్ట ప్లై ఓవర్ కూలి 20 మంది చనిపోయారు.. దేవాదుల పైపులు పేలి నీళ్ళు ఆకాశమంత ఎగిరాయి.. అలాంటి ఘటనలు జరగటం బాధాకరం. కానీ ముందుకు వెళ్ళాం కదా అని ఆయన అన్నారు. ప్రాజెక్టులు అప్పగించొద్దని మేము నిద్ర లేపితే లేచారు.. ఈరోజు మా సభ ఉందని మీరు డైవర్ట్ కోసం పోటీ కార్యక్రమం పెట్టారు.. మీ నీతిని ప్రజలందరూ గమనిస్తున్నారు అని హరీశ్ రావు వెల్లడించారు.

## ఏపీలో మహిళలకు జగన్ సర్కార్ తీపి కబురు..



**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో :** ఏపీ ప్రభుత్వం మహిళలకు గుడ్‌న్యూస్. వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం డబ్బుల విడుదలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. కర్నూలు జిల్లాలో ఈ నెల 24న జరిగే కార్యక్రమంలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జగన్ డబ్బులు జమ చేస్తారు. అగ్ర వర్ణాలకు చెందిన 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు మహిళలకు ఈ పథకం కింద రూ.15వేలు జమ చేస్తున్న సంగతి తెలిసిందే.రాష్ట్రంలో ఈబీసీ వర్గానికి చెందిన మరియు 45 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు అర్హులు. కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ. 10,000.. పట్టణ ప్రాంతాల్లో నెలకు రూ.12వేలు ఆదాయం మాత్రమే ఉండాలి. కుటుంబం యొక్క మొత్తం భూములు 3 ఎకరాల చిత్తడి నేల లేదా 10 ఎకరాల పొడి భూమి లేదా 10 ఎకరాల తడి మరియు పొడి భూమి కలిసి ఉండాలి. కుటుంబ సభ్యులెవరూ ప్రభుత్వ ఉద్యోగి లేదా పెన్షనర్ కాకూడదు.కుటుంబానికి 4 వీలర్ (టాక్సీ, ఆటో, ట్రాక్టర్లు మినహాయింపు) ఉండకూడదు. కుటుంబ సభ్యులెవరూ ఆదాయపు పన్ను చెల్లించకూడదు. పట్టణ ప్రాంతాల్లో ఆస్తి లేని కుటుంబం లేదా మునిసిపాలిటీ లో 750 చదరపు అడుగుల కన్నా ఎక్కువ స్థలం ఉండకూడదు. AP SEVA ద్వారా తీసుకున్న కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు అందజేయాలి. వయసు ధ్రువీకరణ పత్రాలు ( ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ / డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ / టెన్త్ మార్క్స్ మెమో / ఓటర్ ఐడి కార్డ్) అందజేయాల్సి ఉంటుంది. ఆధార్ కార్డు, రెసిడెన్స్ సర్టిఫికేట్, దరఖాస్తుదారుడి పాస్‌పోర్ట్ సైజు ఫోటో.. బ్యాంక్ అకౌంట్.. NPCI యాక్టివ్ లో ఉండాలి. కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు.. పింఛన్ తీసుకునేవారు అనర్హులు. ఈ నిబంధనలో పారిశుద్ధ్య కార్మికులకు మినహాయింపు ఉంది.

## ఢిల్లీలో రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగం..

* ఈ ఉదయం 10 గంటలకు పంజాబ్ నుంచి 2500 ట్రాక్టర్లతో ఢిల్లీకి రైతులు
* ఢిల్లీ చలో మార్చ్‌లో పాల్గొంటున్న 200పైగా రైతు సంఘాలు
* గత రాత్రి కేంద్రమంత్రులతో జరిగిన చర్చలు విఫలం
* రైతులు ఢిల్లీలో అడుగుపెట్టకుండా పోలీసుల కట్టుదిట్టమైన ఏర్పాట్లు
* ఢిల్లీ సరిహద్దుల వద్ద భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్









**తెలంగాణవీణ,జాతీయం :** ఢిల్లీలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఢిల్లీ ముట్టడికి పిలుపునిచ్చిన రైతు సంఘాలను పోలీసులు అడ్డుకున్నారు. ఢిల్లీ వైపు వస్తున్న పంజాబ్, హర్యానా రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో జాతీయ రహదారిలో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. పంజాబ్, హర్యానా సరిహద్దు శింభూలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఢిల్లీ సరిహద్దుల వెంబడి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. రహదారి పొడవునా పోలీసులను మొహరించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడం కోసం కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయి. డ్రోన్లతో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

## ప్రత్యేక హోదా ప్రజా ఉద్యమంగా మారాలి..! : వీవీ లక్ష్మీనారాయణ



**తెలంగాణ వీణ,ఏపీ బ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రజా ఉద్యమంగా మారాలి అంటూ పిలుపునిచ్చారు సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వీవీ లక్ష్మీనారాయణ.. విశాఖలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా అనేది ముగిసిన అధ్యాయం అనే ప్రచారం చేస్తున్నారు.. నమ్మకం పెట్టుకున్న మూడు పార్టీలు మోసం చేశాయి. ప్రత్యేక హోదా ప్రజా ఉద్యమంగా మారాలి అని ఆకాక్షించారు. ఇక, 14వ ఆర్థిక సంఘం ఎప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా వద్దని చెప్పలేదని గుర్తుచేశారు.. కానీ, అసమర్థతను వేరేవాళ్లపై నెట్టేసే ప్రయత్నం రాష్ట్రంలో జరుగుతోందన్నారు. నాలుగు సార్లు అద్భుతమైన అవకాశం వచ్చినా పార్టీలు పట్టించుకోలేదని.. కేంద్రం చెప్పిన చిలక పలుకులనే మన పాలకులు ఇక్కడ చెబుతున్నారు అంటూ దుయ్యబట్టారు వీవీ లక్ష్మీనారాయణ.ఇక, ఒకరేమో ప్రత్యేకహోదా వద్దు, ప్యాకేజీ ముద్దు అన్నారు.. మరొకరు కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్నారు.. ఇంకొకరు తలలు తెగిపడినా ఫర్వాలేదు.. కానీ, మేం పోరాడతాం అని అన్నారు.. కానీ, ప్రత్యేకహోదా రాలేదు, ప్యాకేజీ అందలేదు, మెడలు వంగలేదు, తలలు తెగిపడిందీ లేదు అంటూ గతంలో పాలక, ప్రతిపక్షాలపై లక్ష్మీనారాయణ ఫైర్ అయిన విషయం విదితమే.. నిరుద్యోగం పెరిగిపోయింది, చదువుకున్న పిల్లలు ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారు. ప్రత్యేక హోదా అడగడానికి మూడు సార్లు అద్భుతమైన అవకాశం వచ్చినా.. కానీ అడిగే ధైర్యం చేయలేదని.. రాష్ట్రపతి ఎన్నికలు, ఉపరాష్ట్రపతి ఎన్నికలు, ఢిల్లీ సివిల్ సర్వీసెస్ చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టినప్పుడు ప్రత్యేక హోదా అడగడానికి అవకాశం ఇచ్చింది. కానీ, ప్రత్యేక హోదాపై అడిగే ధైర్యం ఎవరికీ లేకపోయిందని ఆయన ఆరోపణలు గుప్పించిన విషయం విదితమే.

## టీడీపీ లోకి మాగుంట ?



**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో :** ఏపీలో రాబోయే ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థులకు టికెట్ల కేటాయింపు వ్యవహారం అధికార వైసీపీలో వేడి పుట్టిస్తోంది. ఇప్పటికే పలువురు సిట్టింగ్ లకు సీటు లేదంటూ పార్టీ నాయకత్వం స్పష్టంగా చెప్పేసింది. టికెట్ రాదనే క్లారిటీ వచ్చిన నేతలు పక్క పార్టీల వైపు చూస్తున్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఈసారి టికెట్ దక్కకపోవచ్చనే విషయం స్పష్టంగా తెలుస్తోంది. ఢిల్లీ పర్యటనలో మాగుంటను జగన్ కనీసం పలకరించకపోవడం దీనికి నిదర్శనం. ఈ నేపథ్యంలో, మాగుంట శ్రీనివాసులురెడ్డి టీడీపీలో చేరబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈరోజు హైదరాబాద్ లో టీడీపీ అధినేత చంద్రబాబుతో మాగుంట భేటీ అవుతున్నట్టు సమాచారం. పార్లమెంటు సమావేశాలు ముగిసిన అనంతరం ఢిల్లీ నుంచి మాగుంట నేరుగా హైదరాబాద్ చేరుకున్నారు. చంద్రబాబుతో చర్చల సందర్భంగా టీడీపీ సీటుపై హామీ వచ్చిన తర్వాత... ఆ పార్టీలో చేరే విషయాన్ని మాగుంట ఒంగోలులో అధికారికంగా ప్రకటిస్తారు

## తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ రాజీనామా



**తెలంగాణవీణ,జాతీయం :** తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ రాజీనామాను గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చేసిన సిఫారసు ఆధారంగా గవర్నర్ రాజీనామాను ఆమోదించినట్లు రాజ్ భవన్ ఓ ప్రకటనలో తెలిపింది. కాగా సోమవారం తన రాజీనామా లేఖను గవర్నర్‌కు పంపించారు సెంథిల్ బాలాజీ. రాజీనామా ముందువరకు పోర్టుఫోలియో లేని మంత్రిగా 230 రోజులకు పైగా బాలాజీ పనిచేశారు. అంతకుముందు విద్యుత్, ప్రొహిబిషన్ శాఖలను నిర్వహించారు. గతేడాది మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఈ మాజీ మంత్రి ప్రస్తుతం పుఝల్ జైలులో ఉన్నారు. కాగా తన బెయిల్ పిటిషన్‌పై మద్రాస్ హైకోర్టులో ఫిబ్రవరి 14న విచారణ జరగనున్న నేపథ్యంలో బాలాజీ రాజీనామా చేయడం గమనార్హం.

## డిప్యూటీ సీఎం భట్టి సోదరుడు వెంకటేశ్వర్లు కన్నుమూత



**తెలంగాణవీణ,హైదరాబాద్ :** డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇంట తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆయన సోదరుడు భట్టి వెంకటేశ్వర్లు తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న వెంకటేశ్వర్లు ఇవాళ హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. దీంతో వైరాకు వెంకటేశ్వర్లు భౌతిక కాయాన్ని తరలిస్తున్నారు. అయితే, వెంకటేశ్వర్లు ఆయుర్వేద డాక్టరుగా పని చేశారు.. ఇక, తన సోదరుడు వెంకటేశ్వర్లు మరణ వార్త తెలియగానే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అనంతరం హైదరాబాద్ నుంచి వైరాకు బయలుదేరి వెళ్లారు.. షెడ్యూల్ ప్రకారం.. సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మేడిగడ్డ పర్యటనకు వెళ్లేందుకు సిద్ధం అయ్యారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. ఈలోగా సోదరుడు వెంకటేశ్వర్లు మరణించడంతో.. స్వగ్రామానికి బయల్దేరనున్నారు. ఇక, ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో వెంకటేశ్వర్లు అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించనున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ చూసి రావడం వల్ల ఒరిగేది ఏమీ లేదు – బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్

* అధికారంలో ఉండి ఏం చేస్తారో కాంగ్రెస్ పార్టీ చెప్పలేక పోతుంది..
* ఎన్నికల కోసమే కాంగ్రెస్, BRS కొత్త నాటకాలకు తెర లేపాయి..
* కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగిపోయిన విషయం తెలుసుకొని గత ఏడాది అక్టోబర్ 22న మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పరిశీలించారు..
* నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ కి ఫిర్యాదు చేశాం..
* వాళ్ళు అడిగిన ప్రశ్నలకు అప్పటి ప్రభుత్వం కనీసం సమాధానాలు చెప్పలేదు..
* కాళేశ్వరం ప్రాజెక్ట్ చూసి రావడం వల్ల ఒరిగేది ఏమీ లేదు..
* కాళేశ్వరం అవినీతిపై CBI దర్యాప్తుకు ఆదేశించాలని డిమాండ్ చేస్తున్నాం..

## హరీష్ రావు తప్పును ఒప్పుకుంటున్నారు - కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

- ఒకటే బ్యారేజ్ కదా కుంగింది అని మాజీ సాగు నీటి మంత్రి హరీష్ రావు తప్పును ఒప్పుకుంటున్నారు..
- కాళేశ్వరం దేవుడి పేరు మీద భారీ అవినీతి చేశారు..
- సభకు ప్రతిపక్ష నాయకుడు రావడం లేదు..
- కేసీఆర్ లీడర్ గా రీ లాంచ్ చేసుకోవడానికే కేసీఆర్ నల్లగొండ సభ పెట్టుకుంటున్నారు..